విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 11, ఫిబ్రవరి 2025

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జాతీయస్థాయి అబాకస్ పోటీలకు ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన విశ్వశాంతి విద్యానికేతన్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల ఫిబ్రవరి 9వ తేదీన విజయవాడలో జరిగిన అబాకస్ (మ్యాథమెటిక్స్) రాష్ట్రస్థాయి కంప్యూటర్స్ పోటీలలో విశ్వశాంతి స్కూల్ విద్యార్థులు జూనియర్ లెవెల్లో శంకర్ మొదటి ర్యాంకు, కుందన రెండవ ర్యాంకు సాధించి ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి, హెడ్ మిస్సెస్ వరలక్ష్మి తదితరులు అభినందించారు. శిక్షణ ఇచ్చినటువంటి ఉపాధ్యాయులను కూడా అభినందించారు. శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలలో జనవరి నెలలో నంద్యాలలో జరిగిన బాలోత్సవంలో కూడా విద్యార్థులు బహుమతులు సాధించారన్నారు. తమ పాఠశాలలో అన్ని రకాల కల్చర్ యాక్టివిటీస్, ఎడ్యుకేషన్‌కు సంబంధించినటువంటి పోటీలకు, క్రీడలకు, ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు.

నిర్మాణంలో ఉన్న రోడ్లను తనిఖీ చేసిన మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని కైప గ్రామంలో రూ.2 కోట్లతో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోమవారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాల విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా సీసీ రోడ్ల పనులను త్వరగా పూర్తి చేసి వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలకు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు రఘునాథ్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ దిగుబడులతో ఆరోగ్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన దిగుబడులను ఆహా రంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ప్రకృతి వ్యవసాయ పెద్దవంగలి యూనిట్ ఇన్చార్జ్ కదిరి భాషా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసి పండించిన ఆకుకూరలు, కూరగాయలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు, రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని తెలియజేసారు. ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన ఆకుకూరలు, కూరగాయలను విక్రయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసిఆర్పిలు బూర్గుల భాష ,లక్ష్మయ్య, రవి, లక్ష్మినరసమ్మ, సురేష్‌లు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్‌తో రక్తహీనతను అధిగమించవచ్చు

విశాలాంధ్ర-అవుకు : పిల్లలలో రక్తహీనతను నివారించడానికి ఆల్బెండ జోల్ మాత్రలు పనిచేస్తాయి అని ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధి కారులు డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ యమున, డాక్టర్ నవీన్‌లు అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో మండల విద్యాధికారి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ వినోద్ కుమార్ డాక్టర్ యమున, రామాపురం ఉన్నత పాఠశాలలో డాక్టర్ నవీన్‌లు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పిల్లలో రక్తహీనతను అధిగమించే ందుకు ప్రతి విద్యార్థికి ఈ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 9800 మంది విద్యార్థులకు ఈ మాత్రలను పంపిణీ చేశామని అన్నారు పర్సనల్ హైజిన్ వల్ల వీటిని నివారించవచ్చని అన్నారు. మండల వ్యాప్తంగా ఈరోజు గైర్హాజరు విద్యార్థులకు ఈనెల 17వ తేదీన పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హేమీమా, పీహెచ్ మల్లేశ్వరి,సూపర్వైజర్లు వేణుగోపాల్ రాజు, వరలక్ష్మి, దానమ్మ, ఏఎన్ఎం వెంకటేశ్వరమ్మ, ఆశలు, అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

13న మండల సమావేశం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి లాలం రమేష్ అధ్యక్షతన ఈనెల 13 తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మధుసూదనరెడ్డి తెలిపారు. ఈ సమావే శంలో అన్ని శాఖలపై సమీక్ష జరుగుతుంది. మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో తప్పక హాజరు కావాలని కోరారు.

నూతన పైప్ లైన్, కుళాయిలు ఏర్పాటు

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని జూటూరు గ్రామ పంచాయితీ మసర గ్రామమైన కోల్స్ ఆనందపురం గ్రామంలో మంచినీటి కొరత తీర్చేందుకు జూటూరు గ్రామ సర్పంచ్ నాయిని సావిత్రమ్మ పంచాయతీ

నిధులతో నూతన పైప్ లైన్‌ను, కుళాయిలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని సావిత్రమ్మ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని,పాత నీటి కుళాయిల పైప్ లైన్‌కు మరమ్మతులు చేపట్టి, పైప్ లైన్ లేని కాలనీలలో జెసిబి సహాయంతో నూతన పైప్ లైన్ వేసి కొత్త కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి నీటిని వదలడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో లెట్రిన్, బాత్రూమ్స్ మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయిని మద్దిలేటి, నాని ఉపేంద్ర, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోలియో అవగాహనపై ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం పార్క్ రోడ్డు సమీపంలో గల బాలఅకాడమీ రవీంద్ర హైస్కూల్ వారు రోటరీ క్లబ్ నంద్యాల సోమవారం పోలియో అవగాహన కార్యక్రమం 300 మంది విద్యార్థులతో ర్యాలీ స్థానిక మున్సిపల్ ఆఫీసు నుండి సంజీవనగర్ మీదుగా శ్రీనివాస్ సెంటర్ వరకు ర్యాలి చేపట్టారు. ఈ ర్యాలీలో బాల అకాడమీ పాఠశాల ఫౌండర్ ప్రెసిడెంట్ ఎంసి కొండయ్య, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్.సి. మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, మాజీ గవర్నర్ శ్రీరామమూర్తి, కైలాసనాథరెడ్డి, మాలపాటి రాజశేఖర్, ప్రసాద్ రెడ్డి నాగరాజు రావు, తిమ్మారెడ్డిలు మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన శరీరాన్ని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదని, పోలియో వైరస్ చిన్నతనంలోనే శరీరంలోకి ప్రవేశించి శాశ్వత వికలాంగులుగా చేస్తుందని, అందువలన భయంకరమైన పోలియో వైరస్ అరికట్టడానికి ప్రపంచ దేశాలన్నీ ఒకే తాటి మీదికి వచ్చి ప్రతి సంవత్సరం అక్టోబర్ 24వ తేదీన ప్రపంచ పోలియో దినోత్సవంగా పాటించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బాల అకాడమీ కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రాంకో చుట్టుపక్కల గ్రామాలలో అభివృద్ధి మౌలిక వసతుల కల్పనకు పాటుపడుతున్నామని రాంకో యూనిట్ హెడ్ నాగరాజు అన్నారు. సోమవారం మండలంలోని కలవటాల కోటపాడు గ్రామాలలో రాంకో సిఎస్ఆర్ నిధుల కింద పేదల కోసం నిర్మించిన 50 స్మార్ట్ టాయిలెట్స్‌లను కలవటాల గ్రామ సర్పంచ్ కె.సుమలత, కృష్ణ రంగారెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో ఆయా గ్రామాల్లో 50 మంది పేద కుటుంబాలకు స్మార్ట్ టాయిలెట్స్‌ను నిర్మించమని తెలిపారు.రూ.25 లక్షలతో 50 టాయిలెట్లను, ఒక్కొక్క టాయిలెట్‌కు రూ.50వేలతో నిర్మించామని తెలిపారు. గ్రామాలలో బహిరంగ సామూహిక మరుగుదొడ్లతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పేదల కోసం వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించి అందిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. పేదలు స్మార్ట్ టాయిలెట్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

సామాన్య భక్తులకే పెద్దపీట

- ప్రతి భక్తునికి పూర్తి సంతృప్తి దర్శనమయ్యే విధంగా, తొక్కిసలాట లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోండి
- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించండి
- దేవస్థానం అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించిన మంత్రుల బృందం

విశాలాంధ్ర - శ్రీశైలం/ నంద్యాల బ్యూరో : మహాశివరాత్రి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రానికి విచ్చేసే సామాన్య భక్తులకు పెద్దపీట వేసి తొక్కిసలాట లేకుండా శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృందం దేవస్థాన అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. సోమవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్‌రూంలో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హెూం శాఖ మంత్రి వి.అనిత, రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ కె.రామ చంద్రమోహన్, ఎస్.పి. అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, ఉత్సవాల అధికారి చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావులతో కలిసి మహాశివరాత్రి ఏర్పాట్లపై విస్తృత సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనమయ్యేలా పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు వసతులు కల్పించాలని దేవస్థాన అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పలు బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, వైభవంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు గత సంవత్సరం కంటే ఈ ఏడాది 30 శాతం అధికంగా భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ మేరకు ఏర్పాట్లు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రతి భక్తునికి శ్రీస్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, హెూల్డింగ్ ఏరియా, పార్కింగ్ ప్రాంతాలు సక్రమంగా గుర్తించి పార్కింగ్ ప్రాంతం నుండి ఉచితంగా మినీ వాహనాల ఏర్పాట్లు, దేవాలయం వద్దకు భక్తులను చేర్చేలా ఉండాలని సూచించారు. 11 రోజుల మహాశివరాత్రి కార్యక్రమాలలో క్యూ లైన్ నందు భక్తులకు పాలు, మంచినీరు, బిస్కెట్లు అల్పాహారం పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. పసిపిల్లలు కలిగిన వారికి క్యూలైన్లో ఉన్న మహిళలకు పాలు బిస్కెట్లు అందిస్తామని తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సమయాలలో 24, 25, 26, 27 నాలుగు రోజులలో క్యూలైన్లలో వచ్చిన భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం అందజేయాలని దేవస్థానం అధికారులను మంత్రి ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ఆరు డ్రోన్ కెమెరాలను పోలీసు అధికారులకు ఇచ్చేందుకు దేవదాయశాఖ సిద్ధంగా ఉందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎస్పిని సూచిం చారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా పర్యవేక్షించేందుక అవసరమైన మోటార్ వాహనా లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 40 కి.మీ మేర పాదయాత్రతో వచ్చే భక్తులకు స్థానిక చెంచు గూడెములలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మంచినీరు, బిస్కెట్లు తదితర వాటిని ఏర్పాటు చేసుకోవాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. అటవీ చెక్‌పోస్టులను, దేవదాయశాఖ చెక్ పోస్టులలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఉచితంగా వాహనాలను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, దేవదాయ శాఖలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని, ప్రముఖుల దర్శనాలకు టైంస్లాట్ ఏర్పాటు చేయాలన్నారు. ఎంఎల్ఏ సూచనలు ఆహ్వానించదగినవన్నారు. ఈ సమావేశానికి ముందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను విపులంగా వివరించారు. సోమవారం ఉదయం దేవదాయశాఖ కమీషనర్, రామచంద్రమోహన్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.ఎస్. చంద్రశేఖర అజాద్‌లు భక్తుల క్యూలైన్లు, పాగాలంకరణ ఏర్పాట్లు, కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలతోనే నులిపురుగుల నివారణ

విశాలాంధ్ర-రుద్రవరం : చిన్నారులలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ గుళికలతోనే ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చని నంద్యాల జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి, ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమరనాథ్ రెడ్డి, డాక్టర్ గాయత్రి రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణి, నరసాపురం వైద్యాధికారి బాబు అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ 1నుంచి 19సంవత్సరాల లోపు చిన్నారులకు ఆల్బెండ జోల్ మాత్రలు నులిపురుగుల నివారణ కోసం వేయడం జరిగిందన్నారు. ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3295 మందిచిన్నారుల గాను 3213 చిన్నారులకు మాత్రలు వేయడం జరిగిందన్నారు. రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 4820 చిన్నారులకు, నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 99శాతం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం రక్తహీనత వల్ల నీరసంగా ఉండటము, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని అందుకుగాను ఆల్బెండోజల్ మాత్రలను ప్రతి ఆరు మాసాలకు ఓసారి వాడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణ లు తెలియజేశారు. సోమవారం జాతీయ నలుపురుగుల నివారణ కార్యక్రమంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల విద్యార్థులు ఆల్బెండోజల్ మాత్రలను వాడాలన్నారు. నులి పురుగుల నివారణకు బహిరంగ ప్రదేశాల్లో మలివిసర్జన చేయకుండా ఉండడం, బయట తిరిగేటప్పుడు చెప్పులు ధరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఏదైనా తిన్న తర్వాత, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవడం, కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడగడం ఎల్లప్పుడూ శుభ్రమైన నీటిని తాగడం వంటివి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ పంపిణీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని 5వ అంగన్వాడి కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ సువర్ణలత అధ్యక్షతన ఎంపీడీఓ సి.శివమల్లేశ్వరప్ప అంగన్వాడి చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. జాతీయ ఆల్ బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షణలో భాగంగా శిరివెళ్లలోని ఉమామహేశ్వరి అంగన్వాడి సెంటర్‌ను ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడిలోని చిన్నారులకు గర్భిణీ బాలింత మహిళలకు అందుతున్న పౌష్టిక ఆహారం చిన్నారులకు అందిస్తున్న వ్యాక్సినేషన్ బాల బడి తదితర అంశాల గురించి సూపర్వైజర్ సువర్ణలతను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రల వల్ల చిన్నారులకు ఆరోగ్య ఫలాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు వారందరికీ ఆరు నెలలకు ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులిపురుగుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కలుషితమైన నీరు ఆహారం అపరిశుభ్రత కారణంగా మురి నులిపురుగులు వస్తాయని ఎంపీడీవో సూచించారు. చేతులు శుభ్రం చేసుకోవడం కాళ్లకు చెప్పులు వేసుకోవడం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి ఆగస్టు నెలలో ఏడాదికి రెండుసార్లు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్ర వేసుకుంటే నులిపురుగులను అరికట్ట వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు వసుంధర దేవి, టీచర్లు ఉమామహేశ్వరి సుబ్బమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈనెల 8న నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటిల్లో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు అర్హత సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చదరంగం పోటీల యందు తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించి, లక్ష్మీ చైతన్య రెడ్డి రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపిక కాగా, సంతోష్, పవన్, వరుణ్, ఓబులేసు, ఆరిఫ్ హుస్సేన్, విష్ణు, భరత్, జయకృష్ణ, విష్ణువర్ధన్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాదించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై అర్హత సాధించిన విద్యార్థులకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల యందు పాఠశాల చైర్మన్ సుధాకర్, ప్రిన్సిపల్ రమ్యరెడ్డి అభినందన సభ ఏర్పాటు చేశారు. చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంచి ఎంతో పరిణతిని పెంపొంది స్తాయన్నారు. ఇలాంటి క్రీడలు భవిష్యత్తులో విద్యార్థులకు ఉద్యోగాన్వేషణలో ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం షాపు ఈడిగ సుబ్బయ్య కైవసం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కోవెలకుంట్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఉయ్యాలవాడ మండల మద్యం షాపుకు ఈడిగ కులస్తులకు ఇద్దరు దరఖాస్తు చేసుకోగా సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, ప్రొవిజనల్ ఎక్సైజ్ ఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా తీయడం జరిగింది. ఈ లక్కీ డ్రాలో రుద్రవరం మండలం ముత్తులూరు గ్రామానికి చెందిన సుబ్బయ్య లాటరీ తగిలినట్లు ఎక్సైజ్ ఎస్సై సందీప్ తెలిపారు. త్వరలోనే ఉయ్యాలవాడలో మద్యం షాప్ ఓపెన్ చేస్తారని ఆయన తెలిపారు.

వరుస దొంగతనాలు..

విశాలాంధ్ర- రుద్రవరం : మండలంలోని కోటకొండ, ఆర్ నాగులవరం, నరసాపురం గ్రామాలలో ఉన్న దేవాలయాలలో వరుసగా హుండీ దొంగతనాలు జరిగాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని నరసాపురం గ్రామంలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుడికి ఉన్న గేటు తాళాలను పగలగొట్టి గుడి లోపలికి వెళ్లి స్వామికి ఎదురుగా ఉన్న హుండీని దొంగతనంగా తీసుకొని వెళ్లారు. ఈ హుండీలో దాదాపు రూ.50 వేల దాకా నగదు నగలు ఉంటాయని ఆలయ నిర్వహకులు తెలిపారు. దేవాలయంలో దొంగతనం జరిగినట్లు పోలీసులకు గుడి నిర్వాకులు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ వరప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని దొంగతనం ఎలా జరిగింది అనే వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకొని గుడి ప్రదేశాలను పరిశీలించారు. నిర్వాహకులు ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంతో దొంగతనం ఎలా జరిగింది అనే వివరాలు తెలుసుకోవడానికి పోలీసులకు ఇబ్బందికరంగా మారింది. కోటకొండ గ్రామ సమీపంలో ఉన్న మారెమ్మ గుడి, ఆర్ నాగులవరం గ్రామంలో ఉన్న నాగర్పమ్మ గుడిలో గత కొన్నిరోజుల క్రితం హుండీ దొంగతనాలు జరిగాయి. దీంతో భక్తులు దేవాలయాలకు రక్షణలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల పరిధిలోని గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు గత ఏడు వారాలుగా బిల్లులు పడక ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం ఎంపీడీవో వరప్రసాద్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ ఏడు వారాలుగా ఉపాధి కూలీలు పనులు చేసిన బిల్లులు పడకపోతే కుటుంబ జీవనం ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని వారు అన్నారు. రవాణా చార్జీలు పెట్టుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనిచేసే చోట మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ విషయంలో పునరాలోచించాలని ప్రస్తుతం కేటాయించిన 86 వేల కోట్ల రూపాయలు ఏ మూలకు సరిపోవని వారన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు రాములమ్మ,దిబ్బరాజు, శాంతమ్మ, జయమ్మ, దేవి, హనుమంతు, బాబు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు



విశాలాంధ్ర - పాణ్యం : మండల కేంద్రమైన పాణ్యం మేజర్ గ్రామపంచాయతీలో పెద్ద ఎత్తున ఆర్థిక సంఘం నిధులు,జనరల్ ఫండ్ నిధుల దుర్వినియోగం జరిగిందని ఉపసర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. సోమవారం మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనందరావు సమక్షంలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచులు, వార్డు మెంబర్లకు తెలియకుండానే నిధులు దుర్వినియోగం జరిగాయని సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు అధికారులను నిలదీయడం జరిగింది.నిధుల అక్రమాలపై ఉపసర్పంచ్ అధికారులను ప్రశ్నిస్తూ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగకుండా సుమారు 15 లక్షల రూపాయలు అక్రమాలకు ఈవోఆర్డి,పంచాయతీ ఈవో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యలోపం,ఇతర అభివృద్ధి పనులు గాలికి వదిలేసి నిధులు అయిపోయాయని అనడం ఏమిటని ఉపసర్పంచ్ మండిపడ్డారు. నిధులు దుర్వినియోగం చేసిన అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని,లేనిచో ఈ సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈవోఆర్డి చంద్రమౌళీశ్వర గౌడ్ ఈ విషయంపై స్పందిస్తూ ఉప సర్పంచ్ మాట్లాడిన మాటలు అవాస్తవమని,పంచాయతీ అభివృద్ధికి వాడిన నిధులలో ఎలాంటి అవకతవకలు జరగలేదని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలది కీలకపాత్ర : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఆర్థిక, సామాజిక అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యరాజ్యసమితి అధికారికంగా 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా సహకార సంస్థ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో నెలవారీ లక్ష్యాలను నిర్దేశిం చింద న్నారు. ఈ మేరకు జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు కూడా ఐవైసీ స్టేట్ అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అంతర్జాతీయ సహ కార సంవత్సరం స్థిరమైన అభివృద్ధిని నడిపించడంలో, గ్లోబల్ సవాళ్ళను పరిష్కరించ డంలో సహకార సంఘాలు కీలకమైన పాత్రను పోషిస్తాయన్నారు. జనవరి మాసంలో సహకార విలువలను స్వీకరించే సంవత్సరంగా ప్రారంభిస్తూ అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. సహకార క్యాలెండర్ ప్రకారం నెలకు ఓ నినాదంతో అంతర్జాతీయ సహకార ముఖ్య అం శాలు, లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, వాతావరణ చర్యలు, తదితర ఏడు సిద్ధాంతాలతో సత్వరమైన, సమ్మిళిత అభివృద్ధి, ఉత్పత్తులు, సేవల సమృద్ధిని సాధించడమే సహకార సంఘాల లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. సహకార శాఖ, చేనేత, మత్స్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, సహకార బ్యాంకులు, తదితర శాఖలు నిర్దేశించిన విధంగా సహకార సంఘాల అభివృద్ధికి దోహదపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డీసీఓ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-పత్తికొండ: హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, వందికోన రిజర్వాయర్ క్రింద ఆయకట్టు స్థిరీకరణ పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, వైసీపీ రైతు సంఘం విభాగపు బీసీ సెల్ జిల్లా కార్యదర్శి సోమశేఖర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్, మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం అఖిలపక్ష పార్టీల నాయకులు ఆర్డీవో భరత్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ హంద్రీనీవా ప్రధాన కాలువకు ప్రభుత్వం చేపట్టిన సిమెంట్ లైనింగ్ పనులు రద్దుచేసి తుగ్గలి, మద్దికేర మండలాల్లో మినీ రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పత్తికొండ నియోజకవర్గం అనేక దశాబ్దాల నుండి తీవ్ర కరువుకు గురై వర్షాలు పడక వలసలు పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వందికోన రిజర్వాయర్ క్రింద దాదాపు 60 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని, 106 చెరువులకు నీళ్లు నింపి, సాగు, తాగునీరు అందించాల్సి ఉండగా, పనులు పూర్తి చేయని కారణంగా ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు సామర్థ్యాన్ని 40 టీఎంసీల నుండి 80 టీఎంసీలకు పెంచి ప్రధాన కాలువను వెడల్పు చేసి కర్నూలు, అనంతపురం, చిత్తూరు,కడప జిల్లాలో 6 లక్షల 25 వేల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మంది జనాభాకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి.సురేంద్ర కుమార్, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మయ్య, చేతివృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కారన్న, వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.గురుదాసు, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి, నాగరాజు, లోక్ సత్తా పార్టీ నాయకులు జయరాం, సీపీఐ(ఎం) నాయకులు గోపాల్, రైతు సంఘం నాయకులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ని కలిసిన డీఎఫ్‌సీఎస్ ఛైర్మన్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్‌ను ఉమ్మడి కర్నూలు జిల్లా డీఎఫ్‌సీఎస్ ఛైర్మన్ బీఎస్ నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఉమ్మడి కర్నూలు జిల్లా మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధిపై పలు కీలక అంశాలు చర్చించారు. అవాంతరంగా మారుతున్న సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల సమర్థ వినియోగం, ఆధునిక మత్స్య పెంపకం విధానాల ప్రోత్సాహంపై చర్చించారు.

మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు

విశాలాంధ్ర-హొళగుంద: ఆలూరు నియోజకవర్గంలో విండో పవర్ మరియు సోలార్ విద్యుత్ ఉత్పత్తికై రైతులు దగ్గర భూములు తీసుకుంటున్న కంపెనీలు రైతులను దగా చేస్తున్నాయని టీడీపీ నాయకులు హెబ్బటం హెరాన్నూరప్ప ఆరోపించారు. ఏ గ్రామంలో భూములయితే ఉంటాయో వాటిని ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు మరే అవసరాలకు తీసుకున్న వన్ ఇన్ టూ త్రీ గారైతులకు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుంటే పవన విద్యుత్, సూర్య రష్మీ విద్యుత్తుతో విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలు రైతులు దగ్గర చౌకగా భూములు భూములు దోచేస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వాపోయారు. టీడీపీ చెందిన మండల నాయకులు అయితే రైతులకు రూ.12 లక్షల నుండి రూ.15 లక్షల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో దళారుల మాటలు నమ్మి, రైతులు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. టీడీపీ నాయకుడు వెంకట్రాముడు పాల్గొన్నారు.

కాలనీ సమస్యను పరిష్కరించాలి : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు : చదువుల రామయ్య కాలనీలో మౌళిక వసతులు కల్పించాలని సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్య క్రమంలో మున్సిపల్ అదనపు కమిషనర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి పి.రామ కృష్ణా రెడ్డి, నగర సహాయ కార్యదర్శులు మహేష్, శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు నాగరాజు, బీసన్న, నగర నాయకులు రంగన్న, నాగరాజు, శివ, రాముడు తదితరులు కమీషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. కర్నూలు నగర మున్సిపల్ కార్పొరేషన్‌లోని 20వార్డులో కళావతి నగర్ వెనుక భాగంలో ఉన్న చదువుల రామయ్య కాలనీలో మంచి నీటి సమస్యను పరిష్కరించి, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. గత రెండేళ్లుగా ఇబ్బందులు పడుతూ ప్రజలు తిరుగుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు.

మొరాయించిన సర్వర్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని పన్ను వసూళ్ళ కేంద్రంలో సోమవారం గంటన్నర పాటు వెబ్‌సైట్ సర్వర్ మొరాయించింది. దీంతో పన్ను చెల్లింపుదార్లు క్యూలో నిరీక్షించారు. ఈ విషయాన్ని మేనేజర్ ఎన్.చిన్నరాముడు తెలుసుకుని అదనపు కమిషనర్ ఆర్జీవీ క్రిష్ణ దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే రాష్ట్ర పురపాలక శాఖ టెక్నికల్ సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కారించారు. అనంతరం పన్ను చెల్లింపుదార్ల వద్దకు మేనేజర్ వచ్చి సముదాయించారు.

మినీ ట్యాంక్ ధ్వంసంపై ఫిర్యాదు



విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని పెంచికలపాడు గ్రామంలో తాగునీటి మినీ ట్యాంకు ధ్వంసంపై ఆ గ్రామ టీడీపీ నేతలు ఎంపీడీవో శివ నాగ ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ బీకే నాగజ్యోతి భర్త మాజీ ఎంపీటీసీ కృష్ణుడు, టీడీపీ సీనియర్ నేత అలీఫ్ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసి, మినీ ట్యాంక్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తెదేపా పాలనలో మాజీ జెడ్పీటీసీ ప్రభుత్వం నిధులతో మంచి నీటి ట్యాంకును ఏర్పాటు చేసి, కాలనీ వాసులకు తాగునీటిని అందించారని తెలిపారు. వైసీపీ సర్పంచ్ భర్త భాస్కర్ రెడ్డి మంచి నీటి ట్యాంకును ధ్వంసం చేసి, పైపులను తొలగించడంతో గ్రామంలో తాగు నీటి సమస్య ఏర్పడిందన్నారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ట్యాంకును పునరుద్ధరించి కాలనీవాసుల దాహార్తి తీర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నేతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గీతకులాల మద్యం షాప్‌ల ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ప్రభుత్వం గీతకులాల వారికి కేటాయించిన 10 షాప్‌ల ఎంపిక సోమవారం ప్రశాంతంగా ఎంపిక చేశారు. జిల్లా పరిషత్ హాలులో జేసీ డాక్టర్ నవ్య, ఎక్సైజ్‌డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండ్ంట్ సుదీర్‌బాబు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాజశేఖర్‌గౌడ్, ఎక్సైజ్ అధికారులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో 10షాపులకు ప్రభుత్వం గజిట్ విడుదల చేయగా షాప్‌ల కోసం కర్నూలులో 60, ఎమ్మిగనూరు 12, ఆదోని 15, క్రిష్ణగిరి 2, ఆదోని రూరల్ 10, కౌతాళం 9,మద్దికెర 4,కోసిగి 9 ,చిప్పగిరి 4ఆస్పరి 7 మొత్తం 133 దరఖాస్తులు స్వయంగా 62, ఆన్‌లైన్ ద్వారా 73 దరఖాస్తులు చేసుకున్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో నిర్వహించిన లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేశారు. ప్రభుత్వం కేటాయించిన 10 షాప్‌లను లాటరీ సిస్టండ్ ద్వారా ఎంపిక చేసి ప్రకటించారు.

ప్రాక్టికల్స్‌కు 53 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా వ్యాప్తంగా వోకేషనల్ కళాశాలలో 67 సెంటర్లల్లో ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నట్లు ఆర్ఐఓ గురవయ్య శెట్టి సోమవారం ఓ ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేషనల్ కళాశాల ప్రాక్టికల్స్‌కు 2892 గాను 2839 హాజరైనట్లు వారు తెలిపారు.

క్రమశిక్షణగా ఓ లక్ష్యంతో ఎదగాలి

విశాలాంధ్ర -మంత్రాలయం: క్రమశిక్షణతో ఓ లక్ష్యంతో ఎదగాలని ఎస్సై శివాంజల్ సూచించారు. స్థానిక జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన ఈవ్‌టీజింగ్, రాకింగ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు అందరూ స్నేహభావంతో, క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థాయిలో ఉండాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపకులు ఉన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాసులుకు అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: శ్రీకాకుళంలో ఈ నెల 6 నుండి 8 వరకు జరిగిన ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల్లో ఏఐవైఎఫ్ కర్నూలు జిల్లా కార్యదర్శి కొంగర శ్రీనివాసులు ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర సమితి సభ్యులుగా బీసన్నలు ఎన్నికైన సందర్భంగా ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో సీఆర్ భవన్ నందు పూలమల వేసి, వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఏఐవైఎఫ్ నాయకులు, సీపీఐ కర్నూలు నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలతో పోలిస్తే అత్యధిక మంది యువకులు భారత దేశంలో ఉన్నారని, యువశక్తితో దేశం అభివృద్ధి చెందుతుందని గొప్పలు చెప్పే పాలకులు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ఏఐవైఎఫ్‌గా రాష్ట్ర నాయకులుగా ఎన్నికైన నాయకులు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, నిరుద్యోగులకు మెరుగైన వైద్యం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాల కోసం సమరశీల పోరాటాలు కొనసాగించి యువత హక్కుల కోసం ముందుండి పోరాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కర్నూలు నగర సహాయ కార్యదర్శి సి.మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, నగర అధ్యక్షులు నాగరాజు, నగర ఆఫీస్ బేరర్స్ శ్రీకాంత్, అఖిల్, రవి, కళాకర్, శివాజీ, రాజ్ కుమార్, విన్నీ, అద్భుత కుమార్ పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు సాధించేవరకు పోరాటం

విశాలాంధ్ర ఎమ్మిగనూరు: కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలో బాగంగా పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మైనార్టీ కాలనీ నుండి పెద్ద ఎత్తున మహిళలు ర్యాలీగా బయలుదేరి, ఎద్దుల మార్కెట్ సమీపంలో ఉన్న 18 వార్డు సచివాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా జి.రంగన్న మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతిల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు విజయేంద్ర, వీరేష్, దాదావలి, కాజా, ఇస్మాయిల్, అజార్, బాష, అబ్దుల్, నరసింహులు, నాగరాజు, లక్ష్మి, మాబి, ఆశాబీ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే శ్రేయస్కరం

విశాలాంధ్ర - సి.బెళగల్ : ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పండించిన కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయం నందు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఉన్న సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని కొండాపురం, ముడుమాల, కంపాడు గ్రామాల పరిధిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో రైతులు పండించిన ఉత్పత్తులను ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరుగుతుండడం వలన స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆవరణంలో అమ్మడం జరుగుతుంది. వ్యవసాయ అధికారితో పాటు మాస్టర్ ట్రైనర్ వెంకటేష్, యూనిట్ ఇంచార్జులు రవిసాగర్, శేఖర్, వెంకటేష్ ఐసిఆర్పిలు తరుణ్, రాహుల్, పరుష పాల్గొన్నారు.

ఆంజనేయ గుడి నిర్మాణానికి పూజలు

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని గజ్జేహళ్లి లో సోమవారం నూతన అంజనేయ గుడి నిర్మాణానికి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త గజ్జెహళ్లి తిమ్మారెడ్డి, గజ్జెహళ్లి సావిత్రమ్మ, గజ్జహళ్లి హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. చిక్క బళ్లాపురం నుండి తీసుకువచ్చిన రాతి కట్టడాలను వడ్రంగి బహు సుందరంగా చెక్కారు. ఆలయ ధర్మకర్త గజ్జిహళ్లి హనుమంత రెడ్డి మాట్లాడుతూ తాత, ముత్తాతలు నిర్మించిన ఆంజనేయస్వామి నూతన ఆలయ నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు.

విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోండి

విశాలాంధ్ర - తుగ్గలి: మండలంలోని రైతులు ప్రత్యేక గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని ఏవో పవన్ కుమార్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని రాతన గ్రామ సచివాలయంలో రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ప్రారంభించారు. పత్తికొండ సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఎ.మోహన్ విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జీకే పవన్ కుమార్‌లు ప్రారంభించారు.

మాథ్స్ పోటీల్లో విశ్వవాణి స్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - కోడుమూరు: పట్టణంలోని న్యూ విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన కార్తీక్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి వేదిక్ మాథ్స్ పోటీల్లో తన ప్రతిభను చాటాడు. ఈనెల తొమ్మిదో తేదీ ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి వేదిక్ మాథ్స్ పోటీల్లో కార్తీక్ మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. విద్యార్థి తనదైన శైలితో, చక్కని మెలకువలతో తక్కువ సమయంలో వేదిక్ మాథ్స్ పోటీలో తన ప్రతిభను చాటడంతో నిర్వాహకులు మూడో స్థానాన్ని కేటాయించడం జరిగింది. ఇదిలా ఉండగా పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థి కార్తీక్‌ను విశ్వవాణి స్కూల్ మేనేజ్మెంట్ ఖలీల్, గిడ్డయ్య, శ్రీనివాసులు తదితర ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థి కార్తీక్ వేదిక్ మాథ్స్ పోటీల్లో పాల్గొని, మూడో స్థానంలో రాణించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయురాలు రాబియాను పాఠశాల యాజమాన్యం, విద్యార్థి తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్పన, భారతి, రెహనా, మహేశ్వరి, ఈశ్వర్ పాల్గొన్నారు.

మద్దతు ధర కల్పించి, రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, మార్కెట్ యార్డులకు రైతులు పండించి తెచ్చిన కంది, వేరుశనగ పంటలకు గిట్టుబాటు కల్పించి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.పంపన్న గౌడ్, జిల్లా కోశాధికారి కేసీ జబ్బర్, సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని, మద్దతు ధర కల్పించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మిరప, వరి, కొర్ర, సజ్జ, మొక్కజొన్న, వేరుశనగ, కంది తదితర పంటలు గిట్టుబాటు ధరలు లేక పతనమైపోయాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మార్క్ఫెడ్ రంగంలోకి దించి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నరసింహులు, సమీ, మహబూబ్ బాష, హనుమంతు, నాగరాజు, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

నగల వ్యాపారికి బెదిరింపు కాల్స్

విశాలాంధ్ర-గూడూరు: పట్టణానికి చెందిన బంగారు నగల వ్యాపారి కాశీనాథ్ సోదరుడు డమామ్ వెంకటేష్‌కు బెదిరింపు కాల్స్ వచ్చాయని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం డమామ్ వెంకటేష్, కుటుంబ సభ్యులు సానిక ఎస్సై పి.తిమ్మాయ్యకు ఫిర్యాదు చేసి, రక్షణ కల్పించాలని కోరారు. పోలీసులు వివరాల ప్రకారం.. దామం వెంకటేష్ అనే వ్యక్తి నగల వ్యాపారంతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని గతేడాది జూలై 29న దుండగులు కిడ్నాప్ చేసి, నగదు డిమాండ్ చేసినట్లు తెలిపారు. అప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. మరలా ఆ నిందితులు రూ.80 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వకుంటే చంపేస్తామని ఫోన్లో బెదిరింపులు చేశారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిమ్మయ్య తెలిపారు.

13న తాలూకా జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-ఆలూరు: చిప్పగిరి మండలంలోని తిమ్మాపురం, నేమకల్, కుందనగుర్తి చిప్పగిరి హమాలీలతో సోమవారం సమావేశం జరి గింది. 13న ఆలూరులో ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశం నిర్వ హిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుల రామాంజనేయులు తెలిపారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 60 ఏళ్లు నిండిన హమాలీలకు పింఛన్ ఇవ్వాలని, ప్రభుత్వం హమాలీలను ఆదుకో వాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆలూరు కన్వీనర్ వి.రంగన్న, హమాలీ యూనియన్ నాయకులు తిమ్మాపురం బాష, ఎల్లప్ప నేమకల్ రంగయ్య, సత్తార్, రాముడు కుందనగుర్తి చెన్నా రెడ్డి, రామమూర్తి, చిప్పగిరి రాముడు, వెంకప్ప సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

ట్రైనింగ్‌కు వెళుతున్న సర్వశిక్ష అభియాన్ పీడీ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.శ్రీనివాసులు విజయవాడలో రెండు రోజులపాటు జరిగే ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన 23 జిల్లాల నుంచి పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సర్వ శిక్ష అభియాన్ ఆఫీస్ సిబ్బంది హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

కొండకు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు

- కొండలో పత్తి, మిరప పంట వేసినట్లు ధృవీకరించిన వ్యవసాయ సిబ్బంది
- అక్రమ పట్టాదారు పాసుపుస్తకంతో 10 లక్షలు ప్రభుత్వ సొమ్ము దిగిమింగిన వైనం
- విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్

విశాలాంధ్ర - పెద్దకడబూరు : భూమి లేకున్నా కొండకు పట్టాదారు పాసుపుస్తకాలు సృష్టించుకొని ప్రభుత్వ సొమ్ము దిగిమింగిన వ్యక్తులపై, చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి శిక్షించాలని సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శి జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్యకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 603/ఏ1 నందు 103.89 ఎకరాలు పెద్దకొండ కలదన్నారు. సదరు కొండ భూమిలో పెద్దకడబూరుకు చెందిన సీపీఎం రైతు సంఘం జిల్లా నాయకుడని చెప్పుకుంటున్న కమ్మరి పరమేష్ గత 15 సంవత్సరాల క్రితం తన పలుకుబడితో రెవెన్యూ అధికారులు అండతో తన కుమారుడైన కమ్మరి శ్రీనివాసులు పేరు మీదగా సర్వే నెంబర్ 603/ఏ1 నందు 2 ఎకరాలు ఖాతా నెంబర్ 612 ఆధార్ నెంబర్ 597654544899, తన కుమార్తె కమ్మరి ధనలక్ష్మి పేరు మీదగా సర్వేనెంబర్ 603నందు 2 ఎకరాలు ఖాతా నెంబర్ 593 ఆధార్ నెం. 488682566717 అక్రమ పట్టాదారు పాసుపుస్తకాలు పొందారని గుర్తు చేశారు. అంతేకాకుండా ఏకంగా ప్రభుత్వ వ్యవసాయ పథకాలైన రైతు భరోసా, పీఎం కిసాన్, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, పంట నష్టపరిహారం, క్రాప్ రుణాలు, అలాగే సదరు కొండలోనే కమ్మరి శ్రీనివాసులు, కమ్మరి ధనలక్ష్మి, పత్తి, మిరప, పంటలు వేసినట్లు వ్యవసాయ సిబ్బంది ధ్రువీకరించారని తెలిపారు. ఇప్పటి వరకు సుమారుగా రూ.10 లక్షలకు పైగా అక్రమంగా ప్రభుత్వం నుండి లబ్ధి పొందుటకు రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది సహకరించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించి సర్వే నెంబర్ 603 /ఏ1లోని కొండకు అక్రమ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చిన మండల రెవెన్యూ అధికారులపై, కొండలో మిరప, పత్తి పంట వేసినట్లు క్రాప్ నమోదు చేసి ధృవీకరించిన వ్యవసాయ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూమి లేకున్నా కొండకు పట్టాదారు పాసుపుస్తకాలు పొంది ప్రభుత్వ సబ్సిడీ రూ.10 లక్షల రూపాయలు పైగా అక్రమంగా పొందిన కమ్మరి పరమేష్ కొడుకు కమ్మరి శ్రీనివాసులు, కమ్మరి ధనలక్ష్మిపై చీటింగ్ కేసు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ప్రజలు గొడవలకు దూరంగా ఉండి ప్రశాంత జీవనం గడపాలని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు అన్నారు.

ప్రజలు గొడవలకు దూరంగా ఉండాలి

సోమవారం మండల పరిధిలోని హెచ్.మురవణి గ్రామాన్ని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు సందర్శించి, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు గొడవలకు, కొట్లాటలకు దూరంగా ఉండాలని సూచించారు. గొడవలలో ప్రవేశిస్తే కేసులు నమోదు కావడం వల్ల ఏవిధంగా నష్టపోతారో వివరించారు. గొడవపడే ముందు కొద్దిసేపు ఆలోచన చేస్తే చాలా వరకు నేరాలు తగ్గుతాయన్నారు. పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నిరంజన్ రెడ్డి, ఏఎస్ఐ శివరాములు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ పోషకాలు

విశాలాంధ్ర - కర్నూలు : నిత్యం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను ఒక భాగంగా చేర్చుకోవడం ద్వారా మానవ శరీరానికి అవసరమైన సంపూర్ణ పోషకాలు అందుతాయని సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డీన్ వై.శౌరీలు రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కళాశాలలో లైఫ్ సైన్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో మిల్లెట్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మిల్లెట్ల ప్రాముఖ్యతను వివరిస్తూ ఏర్పాటు చేసిన పోస్టర్లు ఆకట్టుకున్నాయి. మిల్లెట్లతో తయారు చేసిన వివిధ రకాల వంటకాలతో పాటు మిల్లెట్ల దోశ స్టాల్ను ఏర్పాటు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శాంత మాట్లాడుతూ చిరుధాన్యాల వినియోగంతో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, ఆరోగ్యవంతులుగా ఉంటామని, వాటితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మిల్లెట్ల వినియోగంపై యువతలో అవగాహన పెరుగుతుందని, ఇది ఆరోగ్యానికి మన సాంప్రదాయ రుచిని అందించే ప్రత్యేకమైన వేడుక అని అన్నారు.

ఇంటింటి సర్వేను ప్రారంభించిన న్యాయమూర్తి

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు సోమవారం న్యాయ సేవా సదన్ నుండి ఇంటింటి సర్వేను న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ప్రారంభించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ఇంటింటి సర్వే నిర్వహించడానికి న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లచే టీమ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో సోమవారం నుండి ఈ నెల 24 తేదీ వరకు విభిన్న సామర్థ్యం గల పిల్లలు, చిన్న వయస్సులోనే ఆరోగ్య లోపాలు పిల్లలను గుర్తించి, వారికి బాలల సత్వర చికిత్స కేంద్రం ద్వారా చికిత్సలు చేపించడం జరుగుతుందని తెలిపారు. న్యాయవాదులు నాగశేషయ్య, లక్ష్మి నారాయణ, ప్యారా లీగల్ వాలంటీర్స్ హేమంత్, జునిద్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 11, ఫిబ్రవరి 2025

వైభవంగా శ్రీ నందీశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

- 800 ఏళ్ల నాటి అతి పురాతన నందీశ్వర విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట
- ఎద్దుల వంశస్తుల సహకారంతో రాతి దూలాలతో గర్భాలయ పునర్నిర్మాణం

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణంలో శ్రీ నందీశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను వీరశైవులు, గ్రామ పెద్దలు, భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని స్థానిక మునిమంద వీధి ప్రాంతంలో వెలసిన శ్రీ నందీశ్వరస్వామి ఆలయంలో వేదపండితులు వెంకటగిరి శివయ్యస్వామి బృందం వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి మూలవిరాట్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. శనివారం నుండి మూడు రోజులపాటు సాగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను వీరశైవులు, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం నందీశ్వరస్వామి ఆలయ యాగశాల ప్రవేశం, గంగ పూజ, అగ్రోదకము, గోపూజ,శ్రీ గణపతి గౌరీ పూజ,నాంది సమారాధన, అఖండ దీపారాధన, నవగ్రహ పూజా వంటి తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఉదయం వాస్తు నంది మృత్యుంజయ ప్రధాన దేవత హెూమం, నవగ్రహ అష్టదిక్పాలక వంటి తదితర పూజలు, సాయంత్రం ఆవాహిత కలశపూజ, రుద్రహెూమము, పుష్పాదివాసము వంటి ప్రత్యేక పూజలు చేశారు. మూడో రోజు స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం, మాఘమాస శుద్ధ త్రయోదశి పునర్వసు నక్షత్ర యుక్త సోమవారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గర్భాలయంలో యంత్ర ప్రతీష్ట, నవధాన్యాల సమర్పణ అనంతరం శ్రీ నందీశ్వర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ప్రతీష్ట మహెూత్సవాలను పురస్కరించుకొని ప్రజలందరూ శ్రీనందీశ్వర స్వామిని దర్శించుకొని కాయ, కర్పూరాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. కోడుమూరు జెడ్పీటీసీ బి.రఘునాథరెడ్డి స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనకు హాజరై నందీశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎద్దుల వంశస్తుల సహకారంతో రాతి దూలాలతో గర్భాలయ పునర్నిర్మాణం : కోడుమూరులోని శిథిలావస్థలో ఉన్న వందల ఏళ్ల నాటి అతి పురాతన దేవాలయంగా పిలవబడే శ్రీ నందీశ్వరస్వామి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా దాతలు వ్యాపారవేత్త, శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రధాన సేవకుడు ఎద్దుల మహేశ్వరరెడ్డి, ఎద్దుల వంశస్థుల పేరున శ్రీనందీశ్వరస్వామి ఆలయ గర్భాలయాన్ని రాతిదూలాలతో ఎంతో అద్భుతంగా పునర్నిర్మించారు. అయితే కోడుమూరుకు చెందిన ఎద్దుల వంశస్థులు తమ స్వంత నిధులతో దాదాపు రూ.13 లక్షలు వెచ్చించి శ్రీనందీశ్వరస్వామి దేవస్థానము పునఃనిర్మాణము చేసిన సందర్భంగా వీరశైవులు, గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయకమిటీ సభ్యులు అందరూ ఎద్దుల మహేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులను పూలమాలలు వేసి, దుశ్యాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎద్దుల మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ అతి పురాతన దేవాలయమైన శ్రీ నందీశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణము చేయడానికి అవకాశము రావడము ఎద్దుల వంశస్థులు చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నానని, ఇది తమకు దక్కిన అదృష్టమన్నారు. నందీశ్వరస్వామి గర్భగుడి నిర్మాణానికి అవకాశమిచ్చిన గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయకమిటీ సభ్యులు అందరికీ ఎద్దుల వారి కుటుంబసభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల సురేంద్రరెడ్డి ఎద్దుల మల్లేశ్వరి, ఎద్దుల సుజాత మహేశ్వర రెడ్డి, శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు విజయసారథి, పెనుమడ రాజశేఖర్, గ్రామ పెద్దలు, భక్తులు, శివస్వాములు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో సేవా కార్యక్రమాలు చేశా

విశాలాంధ్ర-హెూళగుంద: ప్రజల సహకారంతో సేవా కార్యక్రమాలతో పాటు వ్యాపార రంగంలో రాణించానని శ్రీ బాలాజీ పెట్రోలియం సర్వీసెస్ యజమాని చిన్నహేట శేషగిరి అన్నారు. బాలాజీ పెట్రోలియం సర్వీస్ కేంద్రంలో రాత్రి 8 గంటలకు జరిగిన సమావేశంలో భారీ కేకులు కట్ చేశారు. పెట్రోలియం సర్వీస్ ప్రారంభించి 20 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని సరఫరా చేస్తున్నామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఇంధనం సరఫరా చేస్తున్నామన్నారు. తాగునీరు, వాల్కనేజింగ్, పరిశుభ్రత తో పాటు అన్ని వసతులు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. మాజీ ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ బాలాజీ పెట్రోలియం సర్వీస్ యజమానికి ఎల్లప్పుడూ టీడీపీ అండదండగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలు పొందాలని, టీడీపీలో చురుకైన నాయకుడుగా పనిచేశారన్నారు. ఎందరో పేదలకు, అప్పన్న ఆస్తులకు, విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసి నేనున్నానంటూ ముందుకు నడిపారని కొనియాడారు. పెట్రోలియం యజమాని చిన్నహేట శేషగిరి, సతీమణి పద్మావతి, కుమారుడు అశోక్ వారి కుటుంబానికి టిడిపి నాయకులు, అభిమానులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్లు షేక్షావలిక్షా, విజయభాస్కర గౌడ, డాక్టర్ తిప్పయ్య, టీడీపీ నాయకులు కురువ జయరాం, హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి, ఖాదర్ బాష, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, దురగప్ప, తోక వెంకటేష్,పంపా రెడ్డి, చోళ రెడ్డి, ఎర్రి స్వామి, దిడ్డి తిక్క స్వామి, వరాల వీరేష్, భాస్కర్, హంచ్చీరప్ప ,ప్రజలు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు

ఇళ్ల స్థలాలకై కదం తొక్కిన నిరుపేదలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : జూపాడుబంగ్లా గ్రామంలో ఉన్న జగనన్న కాలనీ సమీపంలో ఉన్న కాళీ స్థలాలను చాబోలు, 80బన్నూర్, సిద్దేశ్వరం గ్రామాల దళిత ,గిరిజనులకు ప్రతి కుటుంబానికి 3సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ లేని పక్షం లో పోరాటాన్ని ఉదృతం చేస్తామని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుండి వందల మంది నిరు పేదలు ర్యాలీ గా వెళ్లి తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ముట్టడి చేశారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి రఘురామమూర్తి జిల్లా నాయకులు ఎం .రమేష్ బాబులు పాల్గొని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూపాడుబంగ్లా మండలంలో వందలాది మంది ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు పూరి గుడిసెల్లో అద్దె భవనాల్లో నివసిస్తున్నారని గత ప్రభుత్వంలో వీరికి న్యాయం జరగలేదని వారన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇంకా గుడు కోసం పేద ప్రజలు ఆందోళన బాట పట్టడం సిగ్గుచేటైన విషయం అని వారన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం హామీ ఇచ్చిన ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ఛాబోలు గ్రామస్తులు గత ఐదు సంవత్సరాల నుండి ఇల్లు కూలిపోయే ప్రమాదముంది మాకు గూడు కల్పించండి అని అధికారులను నాయకులను వేడుకుంటున్న స్పందించడం లేదన్నారు. 80 బన్నూరు గ్రామంలో ఉన్న గిరిజనులు అర సెంట్ లో నాలుగు కుటుంబాలు జీవిస్తున్నారని ఇది ఎంత దుర్భరంగా ఉంటుందో అధికారులు తెలుసుకోవాలన్నారు. సిద్దేశ్వరం గ్రామ గిరిజనులు ఎక్కడ ఉన్నారో ఎలా ఉన్నారో తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం గొప్పలు చెప్పుకుంటూ గిరిజనులకు దళితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని హామీ ఇస్తున్నారు తప్ప కనీసం నివసించడానికి ఇల్లు లేని పరిస్థితి ఉందన్నారు.సిపిఐ ఆధ్వర్యంలో వీరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని అనేక రూపాల్లో అర్జీలు ఇస్తూ ఆందోళన చేస్తున్న స్పందించడంలో విఫలం చెందారన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే జుపాడు బంగ్లా మండలంలో అత్యధికంగా అసైన్మెంట్ భూములు ఉన్నాయని అవి భూకబ్జాదారుల చేతుల్లో ఉన్నాయని గ్రామకంత భూములు అక్రమార్కులు ఆక్రమించుకొని పొలాలు చేసుకుని రియల్ ఎస్టేట్ దందా వ్యాపారం చేస్తున్నారని వారిపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నందికొట్కూరు పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ మండల నాయకులు నరసింహ, శ్రీరాములు, నాగన్న,వెంకటరమణ చాబోలు నాయకులు వెంకట రమణ, నాగన్న, 80బన్నూర్ గిరిజన సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ,సిద్దేశ్వర గ్రామ నాయకులు మధు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక వృద్ధిలో ఎంఎస్ఎంఈ సర్వే కీలక పాత్ర

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : దేశ సామాజిక ఆర్థిక వృద్ధిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. నగరంలో వ్యాపారాలకు సంబంధించి ప్రతి షాపు, పరిశ్రమల నుంచి పూర్తి స్థాయిలో వివరాలను ప్రత్యేక యాప్లో నమోదు చేస్తున్నామని తెలిపారు. తద్వారా అవన్నీ డిజిటల్ ప్లాట్ఫాంలోకి వస్తాయని, ఎనిమిది అంశాలపై సర్వే చేస్తున్నామని తెలిపారు. అందులో వ్యాపార యజమాని ఎవరు, ఎంత పెట్టుబడితో పెట్టారు, వ్యాపారం ఎలా ఉంది, సిబ్బంది కొరత ఏమైనా ఉందా, కొత్త సాంకేతికత వినియోగిస్తున్నాం, సిబ్బందికి శిక్షణ అవసరమా, బ్యాంకుల నుంచి రుణాలు పొందుతున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, సరుకు ఎవరికి ఎగుమతి చేస్తారు, ట్రేడింగ్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, వంటి వివరాలను సచివాలయ సిబ్బంది సేకరించడం జరుగుతుందన్నారు. సర్వేకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తలు సహకరించాలని అదనపు కమిషనర్ కోరారు. సర్వే అనంతరం ఉద్యమ్ గుర్తింపు సంఖ్య వస్తుందని, ఆ రిజిస్ట్రేషన్ పత్రం వస్తే బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియ వేగంగా సాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర పరిశ్రమల విధానం నుంచి వచ్చే సౌకర్యాలు, రాయితీలు పొందేందుకు అర్హత లభిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎంఎస్ఎంఈ, ఇతరత్రా ప్రోత్సాహకాలు, రాయితీలు వర్తిస్తాయని, ఇరు ప్రభుత్వాలు ఆహ్వానించే టెండర్లలో పాల్గొనేందుకు అర్హత లభి స్తుందని వెల్లడించారు. మార్కెటింగ్, ఈ-కామర్స్ ద్వారా వ్యాపా రాలు విస్తరించుకునే వీలు ఉంటుందని అదనపు కమిషనర్ పేర్కొన్నారు.

స్టెమితో గుండెకు భరోసా

విశాలాంధ్ర- వెల్దుర్తి: గ్రామీణ ప్రాంత ప్రజలు గుండె నొప్పితో ప్రాణాలు కోల్పో రాదనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టెమి చికిత్సతో గుండెకు భరోసా నిస్తుందని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ బాలచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం హాస్పిటల్లో రోగులకు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఛాతిలో నొప్పి రావడం, ఎడమ చేయి భుజం లాగడం, ఉన్నట్టుండి ఆయాస పెరగడం, స్పృహ తప్పు పడిపోవడం వంటివి గుండెపోటుకు సంకేతాలని అన్నారు. ఈ లక్షణాలు గుర్తించిన వెంటనే గంటలోపు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వస్తే వైద్యులు పరీక్షలు చేసి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేస్తున్న గుండె నిపుణుల డాక్టర్లని సంప్రదించి వెంటనే వారికి 45000 విలువచేసే టెనెక్టి ప్లస్ ఇంజక్షన్ వేస్తారన్నారు. ఇది రక్తం గడ్డ కట్టకుండా పనిచేస్తుందన్నారు. అనంతరం రోగి కోలుకున్నాక కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేస్తారన్నారు. ఇంతటి ఖరీదైన ఇంజక్షన్ను పేద ప్రజల ప్రాణాలు కాపాడాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని మన ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డాక్టర్లు సాహిత్య, చినరంగస్వామి, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రూ.40 వేల టెనెక్టెప్లేజ్ ఇంజెక్షన్

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు టెనెక్టెప్లేజ్ ఇంజెక్షన్ అందుబాటులో ఉంటుందని హాస్పిటల్ సూపర్డెంట్ ప్రభుత్వ వైద్యాధికారి ఎ.రాయుడు తెలిపారు. సోమ వారం ఆయన మాట్లాడుతూ గుండెపోటును నివారించడానికి రూ.40 వేలు విలువ చేసే టెనెక్టెప్లేజ్ ఇంజెక్షన్ ఎన్డీఏ ప్రభుత్వం ఉచితంగా అందుబాటులోనికి తీసుకొని వచ్చారు. చాతినొప్పి, ఆయాసం, స్పృహ కోల్పోవడం, గుండెదడ వంటి లక్షణాలున్న రోగులకు ఈసీజీ పరీక్ష ద్వారా గుండెపోటును గుర్తించి అత్యవసర ఇంజెక్షన్ టెనెక్టెప్లేజ్ను ఇచ్చి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. 45 సంవత్సరాల పైబడిన పురుషులకు, 55సంవత్సరాలు పైబడిన స్త్రీలకు గుండెపోటు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మద్యం సేవించేవారు గుండెపోటుకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

అహెూబిలేసుని ఉత్సవ పల్లకికి పూజలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పారువేట ఉత్సవాలలో భాగంగా ఉయ్యాలవాడ మండలం సర్వాయి పల్లె నుంచి ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంవి నగర్కు చేరుకున్న అహెూబిలేసుని ఉత్సవ పల్లకికి పలువురు పూజలు నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకున్న ఉత్సవపల్లకికి ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పల్లకిలో కొలువు దీరిన శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీ ప్రహ్లాద వరద స్వాములకు పూజలు నిర్వహించారు. వ్యవసాయ శాఖ కార్యాలయ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, రిజిస్టర్ కార్యాలయ అధికారులు, విద్యాశాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు పూజలు నిర్వహిం చారు. అనంతరం డీఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్న పల్లకికి డి.ఎస్.పి ప్రమోద్ కుమార్, సిఐలు మురళీధర్ రెడ్డి, చిరంజీవి, ఎస్ఐలు హరిప్రసాద్, నగినా, పోలీస్ సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ పల్లకిని మోశారు.

మౌజిన్, ఇమాములకు గౌరవ వేతనం విడుదలకు కృషి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మౌజిన్, ఇమాములకు గౌరవ వేతనం విడుదలకు కృషి చేస్తామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. పట్టణం లోని పద్మావతి నగర్లో ఆంధ్ర రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలాన షేక్ ముస్తాక్ అహ్మద్ క్యాంపు కార్యాలయంలో మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ స్వయంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ముస్లింలకు అత్యధిక ప్రాధాన్యతిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ముస్లింలకు మైనార్టీ రుణాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చామని దాని ప్రకారం భవిష్యత్తులో రుణాలు వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ మసీదులో ఉన్న ఖాజిలకు గౌరవ వేతనం విడుదల చేయాలని సీఎం దృష్టికి తీసుకు వెళ్లానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రెండోవ విడతలో దరఖాస్తు చేసుకున్న మౌజిన్, ఇమాములకు గౌరవ వేతనం విడుదల చేయడానికి కృషి చేస్తునామని పేర్కొ న్నారు. నంద్యాల జిల్లాతో పాటు నలుమూలల నుంచి వచ్చిన ముస్లిం మైనార్టీ ప్రజలు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తో చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింల సంక్షేమానికి, అభివృద్ధికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నారని, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా భావిస్తున్నారన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ అభయ ఆంజనేయ విగ్రహా ప్రతీష్ట వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు: పట్టణంలోని జీవన జ్యోతి పాఠశాల సమీపంలో పగిద్యాల ముచ్చుమర్రి వై జంక్షన్లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కమిటీ నిర్వాహ కులు సోమవారం వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, విగ్రహా దాత కొణిదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ ఎస్.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టీడీపీ నందికొట్కూరు నియోజకవర్గ ఇంచార్జి గౌరు వెంకటరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూజ కార్య క్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రదేశంలో విగ్రహా ప్రతిష్ట చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వలుచాని మహేష్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, రజనీ కుమార్ రెడ్డి, దేశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న భూమా

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల కేంద్రంలోని బసవేశ్వర స్వామి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా టిడిపి యువ నేత భూమా జగత్ విఖ్యాత రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తాదులందరికీ ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శిరివెళ్ల టిడిపి వర్గీయుల ఆహ్వానం మేరకు ఆలయానికి భూమా రాగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గుడిలో ఉన్న మూల విరాట్కు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భూమా వెంట మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ యామాగురవ్వ, బీసీ ఫిదా, కందూరు నవీన్ కుమార్ బీఎండీ రఫీ, ఇతర ప్రముఖులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాల్లో చిన్నారులకు నులిపురుగుల నివారణ మందులను వైద్య సిబ్బంది పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని మద్దూరు గ్రామంలో హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సున్నా నుంచి 19 ఏళ్ల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.

విద్యార్థులు పరీక్షల భయం నుండి బయటపడాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పదో తరగతి పరీక్షలు దగ్గరవుతున్న తరుణంలో విధ్యార్థులు ఫోబియో నుండి దూరం కావాలని, భయం నుండి బయటపడాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ అబ్దుల్ హఫీజ్ విద్యార్థులకు ఉద్బోధించారు. బ్రదర్ అజీజ్ తన పర్యటనలో భాగంగా నంద్యాలలో మున్సిపల్ హైస్కూల్, ఉస్మానియా స్కూల్, రాయల్ స్కూల్, క్యాంపస్ స్కూల్, నేషనల్ స్కూల్, మాస్టర్ పబ్లిక్ స్కూల్ తదితర స్కుల్స్ లో రెండు వందల స్కూల్ విద్యార్థులకు పరిక్ష క్యాంపేన్ నిర్వహించారు. పరిక్షలకు తయారు కావడం, పరిక్షలకు వ్రాసే విధానం, పరిక్షల్లో తక్కువ సమయంలో ఎక్కువ రాయడం లాంటి కిటుకుల్లో తర్ఫీదు ఇచ్చారు. ఈ క్యాంపెయిన్లో జోనల్ జనరల్ సెక్రటరీ హఫీజ్తో పాటు యూనిట్ ప్రెసిడెంట్ ఇమ్దాదుల్లా, క్యాంపస్ సెక్రెటరీ ఇర్ఫాన్, అబ్దుల్లా, ఇనాయత్ కాలేజి కరెస్పాండెన్స్, టీచర్స్ పాల్గొన్నారు. పరిక్ష ట్రిక్స్ తమకు లాభదాయకంగా ఉన్నట్టు విద్యార్థులు తెలిపారు.

శివ పంచాక్షరి దీక్ష

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం నాగరాజు శివ పంచాక్షరి మంత్ర దీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా 1,16,640 సార్లు శివ నామాన్ని ఉదయం 6.25 గంటల నుంచి రాత్రి.7.45 వరకు శివ నామాన్ని ఏకధాటిగా జపించారు. ఈ దీక్షకు ఆటంకాలు జరగకుండా దిగ్విజయంగా ముగించాలని, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల ఆశీస్సులతో జరగాలని ఆకాంక్షించారు.

నులిపురుగుల నివారణకు ఆల్బెండోజోల్

విశాలాంధ్ర - సి.బెళగల్: పిల్లల కడుపులో ఉన్న నులిపురుగుల నివారణకు ఆల్బెండోజోల్ మాత్రలు వేస్తే నులిపురుగుల నివారణ చేయవచ్చని ఎంపీడీవో రాణమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ రాణెమ్మ విద్యార్థులకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండోజల్ మాత్రలను పిల్లలకు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనతల వల్ల పిల్లలు నీరసంగా ఉండటం శారీరకంగా, మానసికంగా ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఈఓఆర్డీ ఈశ్వరయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా నాగరాజు స్వామి బాధ్యతలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న నాగరాజు స్వామి సోమవారం ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగరాజు స్వామి మాట్లాడుతూ పెద్దకడబూరు మండల అభివృద్ధికి ఇక్కడి ప్రజా ప్రతినిధుల సహకారంతో తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామాలలో ప్రజల మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెడతానని పేర్కొన్నారు. పెద్దకడబూరు మండల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

దేవరను ప్రశాంతంగా జరుపుకోండి

విశాలాంధ్ర -మంత్రాలయం: రచ్చుమరి గ్రామంలో ఈ నెల 18, 19 జరిగే దేవరను ప్రశాంతంగా జరుపుకోవాలని మాధవరం ఎస్సై విజయ్ కుమార్ గ్రామస్తులకు తెలిపారు. గ్రామంలో ఎలాంటి అల్లరి సృష్టించిన దేవర్లో ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకో వాలని, అలాకాకుండా ఇబ్బంది గురి చేస్తే చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్కానిస్టేబుల్ గురుమూర్తి వీరేషు పోలీసులు ఆంజనేయులు భాస్కరు ఉన్నారు

నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కల్లూరు: కల్లూరు మండలం పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పంచాయతీ కార్యదర్శి శేషన్న తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన పంచాయతీ సెక్రెటరీ సమావేశంలో మండల స్థాయి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా సంజీవరావు ఉపాధ్యక్షులుగా కవిత ప్రధాన కార్యదర్శిగా రోహిణి కోశాధికారిగా సురేంద్ర తోపాటు మరి కొంతమందిని కమిటీలో ఎన్నుకున్నట్లు తెలిపారు ఎన్నికైన నూతన కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరావు శేషన్న శ్రావణ్ భార్గవి బిందు భార్గవి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్సీ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసిన కమిటీ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కోసం సోమవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఎంపీపీ శ్రీవిద్య, తహశీల్దార్ శ్రీనాథ్, ఎంపీడీవో నాగరాజు స్వామి, వైద్యాధికారిణి పిరదౌస్, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు సమావేశమయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి పనులపై చర్చించారు. పీహెచ్సీలో మౌళిక సదుపాయాల కల్పన కోసం ప్రతిపాదనలను ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం ఎంపీపీ శ్రీవిద్య మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మాలల యుద్ధ గర్జన సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలో సోమవారం మాలలతో రాయలసీమ అధ్యక్షులు కోకిల ప్రసాదు జిల్లా అధ్యక్షుడు సాత్రి రాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ దశమి ప్రసాదు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 23వ తేదీన కర్నూల్లో జరగబోయే మాలల యుద్ధ గర్జన సభను మండలంలోని మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రవి, కొప్పెర ఓబులేసు, దాసు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: సీఎం కార్యా లయం నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికా రులతో సమీక్షించారు. సీఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిం చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 17, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 12, డిఎస్ఓకు సంబం ధించి 2, జిల్లా పురావస్తు అధికారి, కోఆపరేటివ్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పౌర సరఫరాల అధికారి, హౌసింగ్ పీడీ, వక్ఫ్ బోర్డుకు సంబం ధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్లో ఉన్నాయని, వెంటనే వీటిని పరిష్కరించాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. పరిషా ్కరంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్కు సంబంధించి లాగిన్లను ఓపెన్ చేసి దరఖాస్తులను చూడ డంలో జాప్యం చేసిన అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు లాగిన్ ను ఓపెన్ చేసి అర్జీలను చూడడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. డీఎస్డీవో, సి.బెళగల్ తహశీల్దార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, ఆలూరు, ఆస్పరి ఎంపీడీఓల లాగిన్లలో వచ్చిన దరఖాస్తులను ఇంకా ఓపెన్ చేసి చూడలేదని, వెంటనే లాగిన్లను ఓపెన్ చేసి చూసి అర్జీలను పరిష్కారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బీకే వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.